


తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

వరంగల్... శుక్రవారం 27,సెప్టెంబర్ 2024

## విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడానికి

# వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయి

**ఆలోచింపజేసిన విద్యార్థుల ఎగ్జిబిట్లు...**
**ప్రకృతికి దగ్గరగా పరిశోధనలు జరగాలి...**
**ఇక్కడి ప్రదర్శనలు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించ బడాలి...**
**జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా....**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్** :విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యత వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు.గురువారం వరంగల్ పట్టణంలోని ఏ వి వి కళాశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను సామజిక సమస్యలకు పరిష్కారం చూపేలా విద్యార్థుల ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావడంతో పాటు వారు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయుక్తమవుతాయన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ 2

## చాకలి ఐలమ్మ కు సీపీ నివాళి



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఐలమ్మకు నివాళులు అర్పించిన వారిలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్,రవీందర్ తో పాటు అదనపు డీసీపీలు, ఏసీపీ లు, ఆర్. ఐ, ఇన్స్ స్పెక్టర్లు పరిపాలన విభాగం అధికారులు, సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నకిలీ,కాలం చెల్లిన బేకరీ ఉత్పత్తులపై

# టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఉక్కుపాదం

**●బారీ మొత్తంలో కల్తీ, కాలం చెల్లిన బేకరీ పదార్థాల కేక్ లపై వాడే పైనాపిల్,ఆపిల్,మంగో, మరియు వివిధ పండ్ల క్రష్ లు,పపూలపై అద్దుకొని తినే చిల్లి,టమోటా సాస్ లు,స్పైసి కోసం వాడే ఫ్లేవార్లు,పౌడర్లు, చాక్లెట్ స్టిక్లు,కలర్ హోట్సు మరియు పేస్ట్ లు లభ్యం.**
**●జిల్లా నలుమూలలకు సప్లయ్ చేసే 196 రకాల సుమారు 8 లక్షల విలువ గల బేకరీ ఐటంలు స్వాధీనం**



**తరంగాలు వరంగల్/ క్రైమ్:** వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత,పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి మధుసూదన్ ఆధ్వర్యంలో వరంగల్ లో బేకరీ లలో తయారు చేయు తిను బండరాలలో వాడే ఆహార ఉత్పత్తులు కల్తీ,నాసిరకం, శుభ్రత పాటించకుండా,కాలం చెల్లినవి వాడుతున్నారు అనే సమాచారం మేరకు వరంగల్ నగరం మొత్తానికి,జిల్లా నలుమూలలకు సప్లయి చేయూ బేకరీ ఐటంలు అమ్మే సంతోష్ కుమార్ కిరణము అండ్ జనరల్ స్టోర్ లో వరంగల్ టాస్క్‌ఫోర్స్ , ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్,ఇంతేజార్గంజ్ 2

## విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడానికి
# వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయి





(మొదటి తరువాయి) దృక్పథం పెంపొందించాలనే ఉద్దేశంతో జిల్లాస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రకృతికి దగ్గరగా పరిశోధనలు జరుగాలని అభిప్రాయపడ్డారు. సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలన్నా రు. రాబోయే రోజుల్లో కొత్త కొత్త ఇన్నోవేషన్ రూపకల్పన జరగాలని,ఇక్కడి ప్రదర్శనలు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించ బడాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆమె సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొంటున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన 45 రకాల ఎగ్జిబిట్స్ ను సందర్శించి, పరిశీలించారు. విద్యార్థులను ఆయా ఎగ్జిబిట్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు,సైన్స్ మేళా సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫొటోలు దిగారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఐ ఈ ఓ, డిగ్రీ కాలేజ్ నోడల్ అధికారి నవీన్, జిల్లా సైన్స్ అధికారి కో కన్వీనర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ భుజంగా రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ అధికారి శ్రీనివాస్, జిల్లా సైన్స్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యనారాయణ హచ్చరిస్ పై
# చర్యలు తీసుకోవాలి



తరంగాలు ప్రతినిధి/వరంగల్ :పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ సత్యనారాయణ హచ్చరిస్ (కోళ్ల పరిశ్రమ) పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ పిర్యాదు చేశారు.ఫిర్యాదు పై స్పందించిన కలెక్టర్ శుక్రవారం రోజున సంబంధిత శాఖ అధికారులను చెరువు వద్దకు వెళ్లి పరిశీలన చేసి , నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు

## నకిలీ,కాలం చెల్లిన బేకరీ ఉత్పత్తులపై
# టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఉక్కుపాదం



(మొదటి తరువాయి) పోలీసులు సంయుక్తంగా దాడి చేసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న మొత్తంలో అపరిశుభ్రంగా,నాసిరకంగా ఉన్న, కాలం చెల్లిన సుమారుగా 8 లక్షల విలువ గల 196 రకాల బేకరీ ఆహార ఉత్పత్తుల తయారీకి వాడే ఫైనాపిల్,ఆపిల్,మంగో,మరియు వివిధ పండ్ల క్రష్ లు,ఫఫ్ లపై అద్దుకొని తినే చిల్లి,టమోటా సాస్ లు,స్ప్రెసి కోసం వాడే ఫ్లేవార్లు,పౌడర్లు, చాక్లెట్ స్టిక్లు,కలర్ హాట్పు మరియు పేస్ట్ మొదలైన బేకరీ లలో తయారు చేయు తిను బండరాలకు వాడే ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని,షాప్ ఓనర్ (నిందితుడు) అంచురీ సంతోష్ కుమార్ ని విచారణ నిమిత్తం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సమక్షంలో ఇంతేజార్గంజ్ పోలీసులకు అప్పగించడం జరిగింది.బారీ మొత్తంలో కల్తీ,కాలం చెల్లిన,అపరిశుభ్ర బేకరీ ఐటంలు పట్టుకోవడంలో ప్రతిభ కనపరచిన టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి మధుసూదన్,టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, రంజిత్ కుమార్,టాస్క్‌ఫోర్స్ ఎస్.ఐ శరత్ ,ఇంతేజార్గంజ్ ఎస్.ఐ వెంకన్న, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణ మూర్తి, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది,ఇంతేజార్గంజ్ పోలీసుల ను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.


### వ్యాపారస్తులకు సి.పి హెచ్చరిక

ఆహార భద్రత విషయంలో అపరిశుభ్రంగా,కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయించినా, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు తప్పవు, ప్రముఖ బ్రాండ్‌లను మార్పు చేసి విక్రయాలు చేస్తున్న నకిలీ వస్తువులపై నిఘా ఉంచాం. గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006, 2011 రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నిబంధనలు పాటించని ఫుడ్ సేఫ్టీ శాఖ సహాయంతో వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం.

### ప్రజలకు సి.పి సూచనలు

అపరిశుభ్ర,కల్తీ ఆహారం ప్రజల(పిల్లల) ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది, కాలం చెల్లిన తినుబండారాలు, స్వీట్లు, బేకరీ పదార్థాలు తిని.. చాలామంది అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. బయటి పదార్థాలు కొనే ముందు అందరూ కాలం చెల్లిన తేదీ వివరాలు చూసుకోవాలి,పాడైన ఆహార పదార్థాలు తినడం వల్ల.. విరేచనాలు, వాంతులు, గ్యాస్ట్రిక్ సమస్యలు, ఉదర సంబంధ వ్యాధుల బారిన పడుతారు, కావున సాధ్యమైనంత వరకు జంక్యూ ఆహార పదార్థాలు తినకుండా ఇంటి ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల,మన పిల్లల,కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లము అవుతాము.

## చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమానికి
## సమాచారం అందించకపోవడం
# దురదృష్టకరం



తరంగాలు ప్రతినిధి/ వరంగల్:భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ జయంతిని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించి కనీసం సమాచారం ఇవ్వకపోవడం దురదృష్టకరమని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ వర్గాలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం చెమటను చిందిస్తే ఈరోజు వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరింది అన్నారు. కానీ నేడు ప్రముఖుల జయంతి, వర్ధంతి, పార్టీకి సంబంధించిన ముఖ్య కార్యక్రమాలకు సంస్థాగతంగా కష్టపడ్డ కార్యకర్తలకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలు వర్ధన్నపేటలో నియోజకవర్గంలో పునరావృతమైతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సరైన సమయంలో స్పందిస్తారని వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు

## డిసిసిబి బ్యాంక్ ను తనిఖీ చేసిన
# టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :వర్ధన్నపేట మున్సిపాలిటీలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) బ్యాంక్ ను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్బంగా రుణమాఫి 2024 కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని,అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలిడ్ ఆధార్లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆదార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేల చేయాలని అన్నారు.బంగారం రుణాలు,లోన్ రికవరీ పై దృష్టి సారించాలని బ్యాంక్ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది.వీరి వెంట ప్యాక్స్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, బ్యాంక్ మేనేజర్ సమత,బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు



తరంగాలు ప్రతినిధి/ వర్ధిన్నపేట: వర్ధన్నపేట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుళ్ల కుమార స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వీరినరేష్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి తోలి ఉద్యమ నాయకురాలు, తెలంగాణ పీడిత ప్రజల కొరకు ఎంతో తపన పడి ఎదురుతిరిగి పోరాడిన వీర మహిళా చాకలి ఐలమ్మ అని,ఆమె ధైర్య సాహసాలు గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మున్సిపల్ కౌన్సిలర్లు తోటకూరి రాజమణి,భానోత్ అనిత శ్రీను,మాజి దేవస్థాన చైర్మన్ లు సిలివేరు.కుమారస్వామి,ఎరుకోండ.వేణు గోపాల్ రావు,మాజీ ఎంపీటీసీ నునవతు.వసంత్ నాయక్,మాజీ సర్పంచ్ మాలోతూ.వెంకన్ననాయక్,గోధుమల.మధు,తోటకూరి శ్రీధర్,మాజీ వార్డు సభ్యులు పిట్టల.రాజు, మైసా, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్బిడి లక్ష్మారెడ్డికి ప్రముఖుల నివాళి


**ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది..అధైర్య పడవద్దు:వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు..కాంగ్రెస్ శ్రేణులు..



నివాళులర్పిస్తున్న టెస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు









**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్బిడి లక్ష్మారెడ్డి ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. గురువారం 11వ, రోజు కార్యక్రమం దమ్మన్నపేటలోని వారి స్వగృహం నందు నిర్వహించారు. కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష్మారెడ్డి కుమారుడు బ్లాక్ కాంగ్రెస్ వర్ధన్నపేట అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి కుటుంబ సభ్యులు లక్ష్మారెడ్డి లేని లోటును జీర్ణించుకోలేకపోతున్నారు. కన్నీటి పర్యంతమవుతున్న సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారిని పరామర్శించి, ఓదార్చారు.ఇలాంటి సందర్భంలో అధైర్యపడవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు వారికి, వారి కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు తో పాటు రాజకీయాలకు అతీతంగా ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.



నివాళులర్పిస్తున్న వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు..



నివాళులర్పిస్తున్న టి టి పి సి సి లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మాని శేఖర్ రావు..



నివాళులర్పిస్తున్న వర్ధన్నపేట జర్నలిస్టులు....